ప్రజాశక్తి
తూర్పుగోదావరి
శనివారం
మే -5
2018
పేజీలు 12

# ప్రపంచీకరణ సవాళ్లకు దీటుగా విద్యార్థులకు శిక్షణ

ప్రజాశక్తి-కాకినాడ

ప్రపంచీకరణ సవాళ్లకు దీటుగా విద్యార్థులకు సాంకేతిక శిక్షణ అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు పలువురు తెలిపారు. జెఎన్‌టియుకె ప్రాంగణంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఎపిఎస్‌ఎస్‌డిసి), డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ ఇన్నోవేషన్ విభాగం ఆధ్వర్యాన నిర్వహించిన సెన్సిటైజేషన్ ప్రోగ్రామ్ టు ఆపరేషనలైజ్ సీమెన్స్ సెంటర్స్ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి విసి ప్రొఫెసర్ ఎస్.రామకృష్ణారావు, ఎపిఎస్‌ఎస్‌డిసి స్పెషల్ సెక్రటరీ ప్రొఫెసర్ ఘంటా సుబ్బారావు, డిజైన్ టెక్ సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్ హరిప్రసాద్, ఎపిఎస్‌ఎస్‌డిసి ప్రాజెక్టు మేనేజర్ డాక్టర్ బి.నాగేశ్వరరావు, ఎపిఎస్‌ఎస్‌డిసి కన్సల్టెంట్ డాక్టర్ ఎన్.శైలజ, రెక్టార్ ప్రొఫెసర్ కె.పూర్ణానందం, ఓఎస్‌డి ప్రొఫెసర్ కెవి.రమణ, యుసిఇకె వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.ప్రసాద్ పాల్గొన్నారు. కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎల్.సుమలత సభకు స్వాగతం పలికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. నూరు శాతం విద్యార్థులు ఉద్యోగాలు పొందేలా వారి నైపుణ్యాలను అభివృద్ధిపరిచే దిశగా ముఖ్య మంత్రి చంద్రబాబు దిశా నిర్దేశంతో ఎపిఎస్‌ఎస్‌డిసిను నెలకొల్పినట్టు తెలిపారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు 40 స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలను నెలకొల్పి వాటిలో 34 టెక్నికల్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్స్‌గాను, ఆరు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గాను తీర్చిదిద్దినట్టు చెప్పారు. మెకానికల్, ఇసిఇ, ఇఇఇ విభాగాల్లో ప్రయోగశాలను నెలకొల్పారని, సాంకేతిక విద్యాసంస్థలకు, పరిశ్రమలకు మధ్యనున్న అంతర్యాన్ని చెరిపివేసి విద్యార్థులకు స్కిల్ సెట్‌ను అభివృద్ధి పరిచేలా నైపుణ్యా భివృద్ధి కేంద్రాలు వ్యవహరిస్తాయని తెలిపారు విద్యార్థులకు వివిధ ప్రాజెక్టలను రూపొందించి సంఘంలో నెలకొన్న సమస్యలకు సృజనాత్మకతతో కూడిన పరిష్కా రాలను అందించేలా శిక్షణను ఇస్తారన్నారు. ప్రొఫెసర్ ఘంటా సుబ్బారావు మాట్లాడుతూ ఐఐటిల్లో లేని ఆధునిక ల్యాబ్ సౌకర్యాలను స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లలో నెలకొల్పారని చెప్పారు. నూతన పోకడలతో నెలకొన్న సాంకేతిక నైపుణ్యాలను వివిధ పరికరాల ద్వారా విద్యార్థులకు నేర్పించి విశ్వవిద్యాలయాలు, పాలిటెక్నిక్‌లు, డిగ్రీ, ఐటిఐలలోని విద్యార్థులకు శిక్షణను ఇప్పిస్తున్నామని తెలిపారు. ఇటీవల కియ మోటార్స్ అనంతపురం జెఎన్‌టియులో నాలుగు వేల మంది విద్యార్థులను ఎంపిక చేశారని, వారిని జార్జియా అట్లాంటాలోని పరిశ్రమలను క్షేత్రస్థాయి పరిశీలనకు పంపించారని తెలిపారు. విశ్వవిద్యాలయాలు సొంతంగా నెలకొల్పలేని కొన్ని ఖరీదైన పరికరాలను జర్మనీ బేస్డ్ సీమెన్స్ సెంటర్‌లు నెలకొల్పి విద్యార్థులకు పరిశోధనలపై అవగాహన కల్పించి వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కలిస్తున్నారని తెలిపారు. ఎపిఎస్‌ఎస్‌డిసి ద్వారా మూడు లక్షల మందికి శిక్షణ ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు, ప్రోగ్రామ్ డైరెక్టర్‌లు, అనుబంధ కళాశాలల ప్రిన్సిపల్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.



సదస్సులో పాల్గొన్న విద్యావేత్తలు

సాక్షి 24|7
తూర్పుగోదావరి
శనివారం 5-5-2018

# నూరు శాతం ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ లక్ష్యం

## ఏపీఎస్ఎస్‌డీ స్పెషల్ కార్యదర్శి సుబ్బారావు



సభలో ప్రసంగిస్తున్న ఏపీ ఎస్ఎస్‌డీ స్పెషల్ కార్యదర్శి సుబ్బారావు

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): నూరు శాతం ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, ఆదిశగా నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని ఏపీ ఎస్ఎస్‌డీ స్పెషల్ కార్యదర్శి ఘంటా సుబ్బారావు తెలిపారు. జేఎన్‌టీయూకేలో శుక్రవారం నిర్వహించిన సెన్సిటైజేషన్ పోగ్రాం టు ఆపరేషన్ సీమెన్స్ ఇన్ ఈస్ట్ గోదావరి క్లస్టర్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రపంచ సవాళ్లను ఎదుర్కొనేలా రాష్ట్రంలో 40 స్కిల్ డవలప్‌మెంట్ కేంద్రాలను నెలకొల్పినట్టు తెలిపారు. వాటిల్లో 34 టెక్నికల్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు, 6 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాలుగా తీర్చిదిద్ది ఈఈఈ, ఈసీఈ విభాగాల్లో ప్రయోగశాలలను ఏర్పాటు చేశామన్నారు. నూతన పోకడలతో నెలకొన్న సాంకేతిక నైపుణ్యాలను వివిధ పరికరాల ద్వారా విశ్వవిద్యాలయాలు, పాలిటెక్నిక్, డిగ్రీ, ఐటీఐల విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల మంది అభ్యర్థులకు శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. కళాశాల యాజమాన్యాలు, ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు నైపుణ్యాభివృద్ధి కేంద్రాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి వాటి ద్వారా లబ్ధిపొందేలా కృషి చేయాలని సూచించారు. జేఎన్‌టీయూకే ఇన్‌చార్జి రామకృష్ణారావు మాట్లాడుతూ జేఎన్‌టీయూ అనుబంధ కళాశాల ప్రిన్సిపాళ్లు, యాజమాన్యాలు దీన్ని సద్వినియోగం చేసుకుని, విద్యార్థుల్లో స్కిల్స్ పెంపొందింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిజైన్‌టెక్ సీనియర్ ప్రాజెక్టు మేనేజర్ హరిప్రసాద్, ఏపీ ఎస్ఎస్‌డీ ప్రాజెక్టు మేనేజర్ నాగేశ్వరరావు, రెక్టార్ పూర్ణానందం, ఓఎస్‌డీ రమణ, జేఎన్‌టీయూకే ఏపీ ఎస్ఎస్‌డీసీ కో-ఆర్డినేటర్ సుమలత పాల్గొన్నారు.